## ENADU

4 MAY 2020

యానాం: లాక్‌డౌన్ పొడిగింపు నేపథ్యంలో ఉదయం 6 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రభుత్వ కార్యాలయాలు, అన్నిరకాల వ్యాపారాలు నిర్వహించుకునేందుకు క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని పుదుచ్చేరి ఆరోగ్యశాఖామంత్రి మల్లాడి కృష్ణారావు ఆదివారం తెలిపారు.

యానాం: మెట్టకూరులో బావిశెట్టి రమణ, శ్రీను బాబు నిత్యావసరాలు అందించారు.

## ANDHRA JYOTHI

4 MAY 2020

### కందిపప్పు పంపిణీ ప్రారంభం

యానాం, మే 3: యానాంలో ఎరుపు రంగు రేషన్‌కార్డుదారులకు రేషన్‌షాపుల్లో మూడు కిలోల కందిపప్పు పంపిణీ ప్రారంభించారు. లాక్‌డౌన్ నేపథ్యంలో కేంద్రం ఎరుపు రంగు రేషన్‌కార్డుదారులకు నెలకు కిలో చొప్పున 3నెలలకు 3కిలోల కందిపప్పు ఉచితంగా అందిస్తోంది.

యానాం: వ్యాపారవేత్త బావిశెట్టి రవణ కుటుంబ సభ్యులు యానాంలోని మెట్టకుర్రు, రమాబాయ్‌నరగ్, మత్స్యకార గ్రామాల్లోని నిరుపేదలకు నిత్యావసరాలు అందజేశారు.

## SAKSHI

4 MAY 2020

### యానాంలో వ్యాపారాలకు సడలింపు

యానాం: పుదుచ్చేరి వ్యాప్తంగా కొనసాగుతున్న లాక్‌డౌన్‌లో సోమవారం నుంచి పలు వ్యాపారాలకు ఆ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వ్యాపారాలు నిర్వహించుకోవచ్చని పేర్కొంది. బార్ అండ్ రెస్టారెంట్లు తెరవకూడదని స్పష్టం చేసింది.

**కిరణ్‌బేడీతోనే అభివృద్ధికి ఆటంకం**

పుదుచ్చేరిలో లాక్‌డౌన్ నేపథ్యంలో ప్రజలకు బియ్యం పంపిణీ 30 శాతం కూడా పూర్తి కాలేదని, దీనికి ఎల్జీ కిరణ్‌బేడీ పెట్టిన నిబంధనలే కారణమని పుదుచ్చేరి ఆరోగ్య శాఖా మంత్రి మల్లాడి కృష్ణారావు ఆరోపించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. యానాంలో జిప్‌మెర్ ఆసుపత్రి, వేంకటేశ్వరస్వామి దేవాలయం నిర్మాణాలకు, జీఎస్‌పీసీ వేట నష్ట పరిహారం పంపిణీ తదితర వాటికి ఆమె ఆటంకాలు కలిగించారన్నారు.

## PRAJA SAKTHI

4 MAY 2020

### 'గవర్నర్ వల్లే బియ్యం పంపిణీలో జాప్యం'

యానాం : ప్రజలకు పంపిణీ కావాల్సిన బియ్యం దాదాపు 80శాతం పూర్తికాలేదని దీనికి ఎల్‌జి కిరణ్‌బేడీ నిబంధనలే కారణమని పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కష్ణారావు అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పుదుచ్చేరి అభివద్ధి నిరోధకురాలిగా బేడీ తయారయ్యారని విమర్శించారు. యానాంలో జిప్‌మర్ ఆసుపత్రి నిర్మాణానికి, వెంకటేశ్వరస్వామి దేవాలయం నిర్మాణానికి, జిఎస్‌పిసి నష్టపరిహారం పంపిణీ తదితరమైన వాటికి ఆటంకాలు కలిగించారన్నారు. వీటిని న్యాయపరంగా ఎదుర్కొంటామన్నారు.

యానాం : యానాంలోని అన్నవర్ గౌడ సంఘ సభ్యుల సహకారంతో లాక్ డౌన్ తో ఇబ్బంది పడుతున్న 90 గౌడ కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అలాగే కురసంపేటలో అబ్దుల్ కలాం నగర్ వాసులు 110 మంది వితంతువులు, వృద్ధులు, వికలాంగులకు నిత్యావసర సరుకులను అందించారు. ఎలిపే గార్డెన్‌లో ప్రజలకు ఎలిపే నాగరావు జ్ఞాపకార్థం ఆయన కుమారులు సుబ్బారావు, రామకష్ణ కూరగాయలు అందించారు.

## ANDHRA PRABHA

ANDHRA PRABHA

4 MAY 2020

### నిత్యావసర వస్తువుల పంపిణీ

యానాం, ప్రభన్యూస్ : యానాం నియోజకవర్గంలోని పలు గ్రామాలలో లాక్ డౌన్ నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలు కుటుంబాలకు దాతలు నిత్యావసర వస్తువులను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు స్థానిక మెట్టకూరు , రమా బాయ్ నగర్, మత్యకార గ్రామ ం తదితర గ్రామాలలోని బావిశెట్టి రమణ శ్రీనివాస్ కుటుంబ సభ్యులు సుమారు 600 కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందజేశారు అదేవిధంగా ముడికి పెద్ద అప్పారావు జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు కోడిగుడ్లు పంపిణీ చేశారు అబ్దుల్ కలాం నగర్లోని గ్రామస్తులు పలు గ్రామాల్లో 105 మంది వృద్ధులకు వితంతువులకు నిత్యావసర వస్తువులను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు ఈసందర్భంగా బావిశెట్టి కుటుంబ సభ్యులను పలువురు సత్కరించారు.

### మందుబాబులకు షాకిచ్చిన పుదుచ్చేరి ప్రభుత్వం

యానాం, ప్రభన్యూస్ : కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి వ్యాప్తంగా మే 17వరకు మద్యం సాపులు తెరిచేది లేదని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి వి నారాయసామి తేల్చిచెప్పారు. ఆదివారం పుదుచ్చేరిలో ఏర్పాటుచేసిన సమావేశంలో పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు సమక్షంలో ముఖ్యమంత్రి నేతృత్వంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఒక్కసారిగా మందుబాబులకు గొంతులో వెలక్కాయ పడ్డట్టయింది. మే 3 తర్వాత మద్యం అమ్మకాలకు గ్రీన్ సిగ్నల్ వస్తాయి అనుకుంటున్న తరుణంలో క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంతో ఒక్కసారిగా మందు బాబు లకు దిమ్మతిరిగింది.